జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 22 జూన్ 2025 పేజీలు : 10



## జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి తో నియోజకవర్గం అభివృద్ధి



తెలంగాణ రూపశిల్ప ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తి తో నియోజకవర్గం ను అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలాన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ).

## మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకరికల్ పర్యటనపై శనివారం ఆమె నకరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాట్ల పై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పర్యవేక్షించారు.



## కిట్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రముఖ యోగ గురువు గురూజీ ప్రతాప్ మహారాజ్ పాల్గొని యోగ ఆవశ్యకతను విద్యార్థులకు విద్యార్థినులకు, విపులంగా వివరించారు .

## నేరాలు పసిగట్టడానికే సీసీ కెమెరాలు

2

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

సీసీ కెమెరాలతో అదుపులోకి నేరాలు...

ఎమ్మెల్యే పద్మావతి,జిల్లా ఎస్పీ నరసింహ



# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నడిగూడెం ఆధ్వర్యంలో
# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం






**నడిగూడెం, జూన్ 21 ,ప్రజా జ్యోతి:** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నడిగూడెం ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ యోగ వలన శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ప్రయోజనాలు పెంపొందుతాయని అన్నారు. ప్రారంభించారని, అదే రోజున ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని పేర్కొన్నారు. యోగా చేయడం వల్ల విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు 30 నిమిషాల పాటు సూర్య నమస్కారాలు యోగాసనాలు చేసినట్లయితే పూర్తి ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. యోగ అనేది ప్రతి మనిషి జీవితంలో ఒక అలవాటు గా చేసుకోవాలన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి గారు మాట్లాడుతూ యోగా వలన ఏకాగ్రత పెరిగి మానసిక ఒత్తిడి తగ్గి పోటీ పరీక్షల్లో మంచి విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన డాక్టర్ హరినాధ్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎ యన్ ఎం సుజాత, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వాణి, ఫిజికల్ డైరెక్టర్ సుశీల, పి ఈ టి శిరీష ఆశాలు,విద్యార్థినులు పాల్గొన్నారు.రి

# తెలంగాణ సోషల్ రెసిడెన్షియల్ పాఠశాలలో యోగా దినోత్సవం

**నల్లగొండ జూన్ 21 (ప్రజా జ్యోతి)** నల్గొండ పట్టణం లోనే జీవిగూడెం తెలంగాణ సోషల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మేరా యువభారత్ నల్గొండ సౌజన్యంతో చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రిన్సిపల్ లలిత కుమారి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. యోగా అనేది పురాతన ఆధ్యాత్మిక అభ్యాసమని యోగా చేయడం ద్వారా మనసు,శరీరాన్ని ఏక దాటిపై తీసుకొని రావచ్చని అన్నారు. విదేశాల్లో యోగాకు పెరుగుతున్న ఆదరణ గురించి ఆమె మాట్లాడుతూ.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోలీసు అధికారులు, న్యాయమూర్తులు వంటి ప్రముఖులు కూడా విదేశాల్లో యోగా నేర్చుకుంటున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ అధికారి నాయక్, రామచంద్ర మిషన్ జంగారెడ్డి,



చత్రపతి యూత్ అసోసియేషన్ సభ్యులు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు పసిగట్టడానికే సీసీ కెమెరాలు

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
సీసీ కెమెరాలతో అదుపులోకి నేరాలు...
ఎమ్మెల్యే పద్మావతి,జిల్లా ఎస్పీ నరసింహా



**కోదాడ టౌన్, జూన్ 21 (ప్రజా జ్యోతి):** నేరాలు పసి కట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం జిల్లా ఎస్పీ నర్సింహ లు అన్నారు. శనివారం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీస్ కంట్రోల్ రూమ్ లో సీసీ కెమెరాలు ప్రారంభించి మాట్లాడారు. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని శాంతి భద్రతలను పరిరక్షిం చాలన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. సిసి కెమెరా ఏర్పాటు పై విస్తృత అవగాహన కల్పించా లన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పూర్తి సహకారాలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీధర్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్, రూరల్ సీఐ రజిత రెడ్డి, టీపిసిసి చింతకంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, డాక్టర్లు సుబ్బారావు, దశరథ నాయక్, అంది సత్యం, రంగారావు ఎస్ఐలు సుధీర్ కుమార్ అనిల్ రెడ్డి రాంబాబు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ



సంస్థాన్ నారాయణపురం, జూన్ 21, (ప్రజాజ్యోతి) : త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ముఖ్య నాయకులు, బూత్ వస్తాయి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతుబంధు, రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, నాయకులు ఉప్పల లింగస్వామి, రాచకొండ రమేష్, కొండేటి నరసింహ, ఉప్పల కృష్ణ, చిలువేరు కృష్ణ, చిలివేరు నరసింహ, చిలివేరు శంకర్, కొండా నవీన్, మహేశ్వరం విఘ్నేశ్వర్, జక్కల యాదయ్య, అంతటి స్వామి, బొమ్మన బోయిన రవికుమార్, బల్గూరి శివ , గొల్లూరి నవీన్, నవీన్ చిలువేరు అంజయ్య, గునీగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌక ధరల దుకాణాల డీలర్ల పరీక్షలో అభ్యర్థుల మార్కులు బహిర్గత పరచాలంటూ సబ్ కలెక్టర్‌కు వినతి

**మిర్యాలగూడ, జూన్ 21,(ప్రజాజ్యోతి):** ఈనెల 18న జరిగిన చౌక ధరల దుకాణాల డీలర్ లనియామకం కోసం జరిగిన పరీక్షలో ఎవరెవరికి ఎన్ని మార్కులు వచ్చాయో బహిర్గత పరచాలని కోరుతూ శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూమిర్యాలగూడ డివిజన్ పరిధిలో తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద ఖాళీగా వున్న రేషన్ షాపుల నిర్వహణ కోసం మే 18న 30 గ్రామాలకు సంబంధించిన ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్షిప్ కోసం పరీక్షలు రాశారని అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ లిస్ట్ ఆధారంగా ఐదుగురిని ఇంటర్వ్యూకు సెలెక్ట్ చేశారని,కానీ మార్కుల యొక్క లిస్టును బహిర్గత పరచకపోవడంతో మిగతా అభ్యర్థులు అపోహ పడుతున్నారని కావున పరీక్ష రాసిన అభ్యర్థు లందరి మార్కులను బహిరంగపరచాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు లింగంగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, సింగం నరేష్ యాదవ్,ధోనీటి శేఖర్ పాల్గొన్నారు.



# జూలై 9 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయండి.

● సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ...



**నడిగూడెం ,జూన్ 21, ప్రజా జ్యోతి:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9 న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం నడిగూడెం మండల పరిధిలోని వేణుగోపాలపురం గ్రామంలో వ్యవసాయ కార్మికులతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, 60 సంవత్సరాల నిండిన వ్యవసాయ కార్మికులందరికీ వృద్ధాప్య పింఛన్ 10000 రూపాయలు చెల్లించాలని, ప్రతి వ్యవసాయ కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, కూలి బందు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటలు పనిదినాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని,కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాల పై , స్కీం వర్కర్స్ సమస్యలపై, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై ఎనాడు పట్టించుకోని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం నేటికి 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు రూపాయలు మాఫీ చేసిందని విమర్శించారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా జాతీయ కార్మిక సంఘాలు రాష్ట్ర కార్మిక సంఘాలు సైతం వివిధ రాష్ట్రాల యూనియన్ లు సైతం ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో మండలంలోని అన్ని గ్రామాల గ్రామీణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి సంపతి పిచ్చయ్య, రేఖ తిరపయ్య, కోలపుడి లక్ష్మి, చింతపల్లి నాగమ్మ, కొచ్చర్ల లక్ష్మి, గోలి అన్నమ్మ,గోలి ఎంకటి, వీరస్వామి, గోలి కవలమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, కందుల సంజీవరావు, కిన్నెర వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# పాలడుగు ప్రసాద్ మృతి గ్రామానికి తీరని లోటు

● కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిబీ



**నడిగూడెం ,జూన్ 21 ,ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని కేశవపురం గ్రామానికి చెందిన ఇటీవల అకస్మాత్తుగా మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు ప్రసాద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని కోదాడ ఎమ్మెల్యే అన్నారు. శనివారం కేశవాపురం గ్రామంలో ప్రసాద్ దశదినకర్మకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి హాజరై పాలడుగు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసినివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు గోసుల రాజేష్, కొల్లు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్న శీను, గుండు శీను, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్, దేవ బత్తిని రమేష్ ప్రసాద్, వల్లపు శీను, కాసాని వెంకన్న,, శెట్టి సతీష్, అట్లూరి నాగేందర్ రెడ్డి, వేల్పుల సోమయ్య, బొడ్డు గోవర్ధన్, భారీ వెంకన్న, విజయవర్ధన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బాణాల కవిత, గుర్రం నీలిమా గాంధీ, నలిని, వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు....

# పేదల సొంతింటి కల సాకారం చేస్తాం

: నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు,జూన్ 21(ప్రజాజ్యోతి) :** పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేస్తుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శనివారం మండలంలోని బంకాపురం, వెనిగండ్ల, వెంగన్నగూడెం, గుంటికగూడెం, ముప్పారం, సోమారిగూడెం గ్రామాల్లో ఎంపీడీఓ గుర్రం వెంకటేశంతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు.ప్రభుత్వ సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ పక్కా ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, ఉన్నం సత్యనారాయణ, ఉన్నం పెద్ద వెంకటేశ్వర్లు, గుండా లింగయ్య, చెరక శ్రీను, మాజీ సర్పంచ్ లు మెరెడ్డి వెంకటరమణ, గంగాధర్, మైసయ్య, నాగరాజు, కొండారు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుంది

యోగాను మించిన ఔషధం లేదు

ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు



**నాంపల్లి, జూన్,21(ప్రజా జ్యోతి):** యోగాతో ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి పెరుగుతుందని, శారీరకంగా, మానసికంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నాంపల్లిలో గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మనస్సు,శరీరం మధ్య సమతుల్యత ఉంటుందని, యోగాను మించిన ఔషధం లేదని అన్నారు. విద్యార్థులకు రోగ నిరోధక శక్తి పెంపొందిస్తుంది. మానసిక ప్రశాంతత కలుగుతుందని, ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవచ్చు అన్నారు. ప్రతి దినం ఉదయం, సాయంత్రం వేళలో యోగా చేయడం వలన యోగాతో మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని రక్తపోటును తగ్గిస్తుంది. వృద్ధప్య చాయలు దూరం అవుతాయని, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని ఆందోళన తగ్గిస్తుందన్నారు. దీర్ఘకాలిక వెన్ను నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రధానోపాధ్యాయులు సామల వెంకటేశం, రామేశ్వరి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కు బిసి ముఖ్యమంత్రి అయినప్పుడే జయశంకర్ సార్ కి అసలైన నివాళి

బిసి నాయకుడు లింగంగౌడ్



**మిర్యాలగూడ, జూన్ 21,(ప్రజాజ్యోతి):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 11వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనునిత్యంపరితపించి,మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తన జీవితాన్ని ధారబోసినమహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బ్రతికి ఎంతోమందిలో ఉద్యమ స్ఫూర్తినిరగిలించారన్నారు .అంకెలు, లెక్కలు ఆధారా లతో సహా ఉమ్మడి రాష్ట్రం లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్నిసహేతుకంగా వివరిస్తూ ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ అని అన్నారు. బిసి వ్యక్తి ముఖ్యమంత్రిఅయినప్పుడే జయశంకర్ సార్ కి అసలైన నివాళి అని లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, యర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, జానపాటి రవి, బంటు సైదులు, సింగం నరేష్ యాదవ్ నక్క శేఖర్, కోలా యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**కోదాడ టౌన్, జూన్ 21(ప్రజా జ్యోతి):** కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ప్రముఖ యోగ గురువు గురూజీ ప్రతాప్ మహారాజ్ పాల్గొని యోగ ఆవశ్యకతను విద్యార్థులకు విద్యార్థినులకు, విపులంగా వివరించారు .యోగ అంటే జీవితాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవడం అని, ప్రాచీన భారతీయ విజ్ఞానం మానవాళికి అందించిన అపురూప నవ యోగ అని, దేహాన్ని దేవాలయంగా, జీవుణ్ణి దేవుడిగా,జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా, అలహాదంగా మలచుకోవడానికి మార్గాన్ని చూపించేది యోగ అన్నారు. అనంతరం కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ,విద్యార్థి నులు యోగ ను దిన చర్య గా పాటించాలని, యోగ తోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు గా ఉంటారని అన్నారు. యోగ కార్యక్రమం లో ప్రముఖ బ్రీతింగ్ కోచ్ నిపుణులు గెల్లా. బద్రీనాథ్ పాల్గొని, విద్యార్థినులకు బ్రీతింగ్ మెలుకువ లు నేర్పించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు, ప్రోగ్రాం కన్వీనర్ ఇరుకుళ్ళ చెన్నకేశవరావు,స్వర్ణ భారతి ట్రస్ట్ ఫౌండర్ గాదంశెట్టిశ్రీనివాస్, రాజశేఖర్,విద్యార్థి నులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం

- యోగాను అనుసరించడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు
- ముఖ్యఅతిథిగా-ఎంపీడీవో బండారు యాదగిరి



**చండూరు జూన్ 21 (ప్రజా జ్యోతి)** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చండూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నల్గొండ జిల్లా చండూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి బండారు యాదగిరి హాజరై విద్యార్థులు తన నిత్యజీవితంలో యోగాని భాగంగా చేసుకుంటే అద్భుత ఫలితాలు ఉంటాయని, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చదువుపై మంచి ఏకాగ్రత ఏర్పడుతుందని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని, అదేవిధంగా యోగ ప్రాచీన భారతదేశంలో అభివృద్ధి చేసిన ఒక ప్రక్రియ అని, ఇది నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అవలంబించడం మన భారతదేశానికి మనకు గర్వకారణమని వంటశాల మరియు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు గడ్డ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కోటి, యోగా టీచర్ తులసి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా చండూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానికులతో కలిసి చండూర్ ఎస్ఐ వెంకన్న గౌడ్ యోగా శిక్షకులు మాధగోని నాగార్జున యువత పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆసనాలు సూర్య నమస్కారాలు చేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# క్రమం తప్పకుండా యోగ చేయాలి

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష



**రామన్నపేట, జూన్ 21 ప్రజా జ్యోతి** క్రమం తప్పకుండా యోగ చేయడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష అన్నారు. శనివారం నాడు ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా రామన్నపేట కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. అక్కడ యోగ మాస్టర్ చందన గైడ్లెన్స్ ప్రకారం జడ్జీ తో పాటు పాల్గొన్న వారందరూ వివిధ రకాల ఆసనాలు చేస్తూ మానసికంగా, శారీరకంగా వత్తిడి ల నుండి విముక్తి పొందారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో వ్యక్తి రోజు వారీగా చేసే పనులలో ఎంతో ట్రేస్ కి గురై ఉంటారు కావున ప్రతి రోజు కొంత సమయం కేటాయించడం వల్ల మనస్సు, తేలికపడి యాక్టివ్ గా ఉంటూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు అడ్వకేట్ లు, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు ప్రసాద్ మృతి భాదాకరం..




**నడిగూడెం ,జూన్ 21 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల పరిధిలోని కేశవాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ప్రసాద్ హార్ట్ ఎటాక్ తో అకాలమరణం చెందగా దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బి ఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రసాద్ అకాలమరణం చెందడం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు దిలీప్, వెంకటేష్, పాల్గొన్నారు..

## చట్టాల పై బాలలు అవగాహన పెంచుకోవాలి..!



**మిర్యాలగూడ, జూన్ 21, (ప్రజాజ్యోతి):-** బాల, బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ బాలల హక్కుల పరిరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ ఎం.వెంకటసింహాఅన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్ మోడల్ స్కూల్, కాలేజిలో బాలల చట్టాలు, సమస్య లు, బాల్యవివాహాలు, పోక్సో చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ విభాగం సూపర్వైజర్ ఆర్.వాణీ, పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ రూపశ్రీ, హెల్త్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్ , రెహానా, జయరాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రంజిత, ఆశ వర్కర్ కుమారి, అంగన్వాడీ టీచర్, దుర్గా భవాని,ఎన్జిఓలు అశ్వీత జి కవిత తదితరులు పాల్గొన్నారు.

## 12 స్తంభాలకు వెలగని వీధిలైట్లు



**భూదాన్ పోచంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన మాధవ నగర్ కాలనీలో 12 స్తంభాలకు వీధిలైట్లు వెలుగాక పోవడంతో కాలనీ అంధకారంలోకి పోయింది. రాత్రి అయితే చాలు ఇంటినుంచి బయటికి వెళ్లాలంటే కాలనీవాసులకు తిప్పలు తప్పడం లేదు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ చూపి వీధిలైట్లును మరమ్మతులు చేపట్టి విద్యుత్ వెలుగులు కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం





- యోగాను అనుసరించడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు
- ముఖ్యఅతిథిగా-ఎంపీడీవో బందారు యాదగిరి
- చందూర్ ఎస్ఐ వెంకన్న గౌడ్

**చందూరు జూన్ 21 (ప్రజా జ్యోతి)** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని చందూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నల్గొండ జిల్లా చందూరు మండలం బంగారిగడ్డ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన యోగా దినోత్సవ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి బందారు యాదగిరి హాజరై విద్యార్థులు తన నిత్యజీవితంలో యోగాని భాగంగా చేసుకుంటే అద్భుత ఫలితాలు ఉంటాయని, ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చదువుపై మంచి ఏకాగ్రత ఏర్పడుతుందని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని, అదేవిధంగా యోగ ప్రాచీన భారతదేశంలో అభివృద్ధి చేసిన ఒక ప్రక్రియ అని, ఇది నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో అవలంబించడం మన భారతదేశానికి మనకు గర్వకారణమని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటశాల మరియు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు గడ్డ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రామలింగయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి కోటి, యోగా టీచర్ తులసి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా చండూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానికులతో కలిసి చండూర్ ఎస్ఐ వెంకన్న గౌడ్ యోగా శిక్షకులు మాధగోని నాగార్జున యువత పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆసనాలు సూర్య నమస్కారాలు చేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# జయశంకర్ ఉద్యమ స్ఫూర్తి తో నియోజకవర్గం అభివృద్ధి

-ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**మిర్యాలగూడ, జూన్ 21,(ప్రజాజ్యోతి):** తెలంగాణ రూపశిల్ప ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తి తో నియోజకవర్గం ను అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి లో అందరూ భాగస్వాములు కావాలాన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్ ). జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి సాగర్ రోడ్డు లోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ అన్నారు. తెలంగాణ కోసం ఆయన చేసిన త్యాగం, తెలంగాణ ప్రజల కోసం ఆయన ఒక విద్యావేత్త మాత్రమే కాదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకుడు అని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే దృఢ సంకల్పంతో ఎన్నో సంవత్సరాలు కృషి చేశారన్నారు. తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపి ఉద్యమాన్ని ముందుకు నడిపించారన్నారు. ఆయన జీవితం మనందరికీ ఒక ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడానికి తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలన్నారు. జయశంకర్ సార్ స్ఫూర్తితో మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, రుణాల్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్, ఉద్యమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపురం లో ప్రపంచ యోగా దినోత్సవం



**చందూరు జూన్ 21 ( ప్రజా జ్యోతి):** ఎం.పీ.యు.పి.ఎస్. కొండాపురం లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులను పద్మాసనంలో కూర్చుండబెట్టి విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూత ముత్యాలు యోగా గురించి మన పూర్వీకులు ఋషులు తపస్సును ఆచరించి యోగా ను డెవలప్ చేశారని ప్రపంచానికి భారతదేశం అందించిన కానుక యోగ అని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఏ. భద్రయ్య, వి. భగవంతు రెడ్డి, జే. పావని, డి. అరుణ, గ్రామ కార్యదర్శి పాండురంగం, బీబీ దాసు, తదితరులు పాల్గొన్నారు.

## శ్వాస పైన ధ్యాస... మనో వికాసానికి ఆశ

- - హెడ్మాస్టర్ నసీమున్నీసాబేగం

హరిజనవాడ సర్కార్ బడి లో యోగా



**దామరచర్ల, జూన్ 21, ( ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నసీమున్నీసాబేగం, ఉపాధ్యాయురాలు శారదా దేవి లు మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వలన శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు జ్ఞాపక శక్తి, ఏకాగ్రత పెరుగుతుంద న్నారు. యోగ పట్ల విద్యార్థులలో అవగాహన కల్పించారు. నిత్యం ఉదయం సాయంత్రం వేళల్లో యోగ ఆసనాలు ప్రాక్టీస్ చేయాలని కోరారు.ఈకార్యక్రమం లో విద్యార్థులు యోగాభ్యాసం చేశారు.

## 23, 24 తేదీలలో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి...!

దబ్బికార్ మల్లేష్



**మిర్యాలగూడ, జూన్ 21,( ప్రజాజ్యోతి ):** ఈనెల 23 24 తేదీలలో మిర్యాలగూడ మండలంలోని యాదగిరిపల్లి లో ఎస్ ఎస్ డి ఫంక్షన్ హాల్లో సిపిఎంనియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతులునిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాజకీయ శిక్షణ తరగ తులకు నియోజకవర్గం లోని జిల్లా, మండల, పట్టణ కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి కార్యకర్తల్లో రాజకీయ చైతన్యంతీసుకురానున్నట్లు తెలిపారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావా లని, గ్రామాలలో ఎర్రజెండా ప్రతినిధులు గెలిచే విధంగా గ్రామంలో కార్యకర్తల కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, పాపిరెడ్డి, ఉన్న వెంకటేశ్వర్లయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి మండలం, జూన్ 21 (ప్రజా జ్యోతి)** తుర్కపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, యోగ శిక్షకులు, జిల్లా బౌద్ధిక్ ప్రముఖ బూడిద మచ్చగిరి లు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు ఈరోజు యోగా దినోత్సవం నిర్వహిస్తున్నాయని అన్నారు. ప్రతిరోజు యోగా ఒక గంట చేయడం వల్ల ఎటువంటి వ్యాధులు, హార్ట్ ఎటాక్, పక్షవాతం, శ్వాసకోశ సమస్యలు మన దరి చేరవన్నారు. ప్రతిరోజు అందరూ యోగ తప్పనిసరిగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సైదులు, ఆకుల రమేష్, కొక్కొండ లక్ష్మీనారాయణ, బానోతు శత్రు నాయక్, డొంకని రాజు గౌడ్,, బొల్లు నరసింహ యాదవ్, మాలోతు రమేష్ నాయక్ ,బానోతు శంకర్ నాయక్ ,మేకల పాండు యాదవ్, ఏడుమూల మహేందర్, కూరెళ్ళ సందీప్ చారి ,ఎలగల భాను ప్రసాద్, కందుకూరి వేణు, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, మాలోతు నరేందర్ నాయక్, బాల ఆదిత్య, ఒగ్గు శివప్రసాద్, శ్రీధర్, జూకోటి విష్ణు, బర్మ అనిల్, డాక్టర్ ప్రకాష్ నాయక్, భాను, శివ ,లోకేష్ ,భరత్ పాల్గొన్నారు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పతాంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన గొప్ప వరం యోగా అని, ప్రతిరోజు యోగా అభ్యాసం చేసినట్లయితే ఉన్నత వ్యక్తిత్వ నిర్మాణం జరిగి శారీరక దృఢత్వంతో పాటు మానసిక పరిపక్వత పెంపొంది తద్వారా ఉత్తమ సమాజం తయారవుతుందని అన్నారు. వ్యాధి రహిత భారతదేశం తయారు



కావాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు యోగ జీవితంలో ఒక భాగం చేసుకోవాలని అన్నారు. ఇంత గొప్పదైన యోగా కేవలం భారతీయులకే పరిమితం కావద్దని, ఇది విశ్వవ్యాప్తం కావాలన్న సంకల్పంతో 2015లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి సంవత్సరం పగటి సమయం అధికంగా ఉండే జూన్ 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరపాలని ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించి ఆమోదించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మల్లం చంద్రమౌళి, ఉపాధ్యాయులు బల్ల ఉపేంద్రరావు, దేసా శ్రీనివాసాచారి ,పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ ,దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుగుల సుజాత, శ్రీరామ్ బట్ల మాధురి, బాసెట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు

# వికలాంగులకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలి



● బీవీహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్

**గరిడేపల్లి,జూన్ 21,(ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో వికలాంగులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు.సంఘం నల్గొండ జిల్లా ఇన్చార్జి కుర్ర గోపి యాదవ్ అధ్యక్షతన గరిడేపల్లి లో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన అనంతరమే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ఆయన కోరారు.వికలాంగులకు ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించకుండా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తే గరిడేపల్లి గడ్డ నుంచి కాంగ్రెస్ పార్టీని అంతం చేసేలా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.ఎన్నికల ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అమలు చేయకుండా ఎన్నికల కోసం ముందుకెళ్లడం వికలాంగుల సమాజాన్ని మోసం చేయడమేనని అన్నారు.రాష్ట్రంలో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు పెన్షన్ 6000 పెంచాలని,వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని,బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తే వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి,మండల వికలాంగుల సంఘం మహిళ అధ్యక్షురాలు నాగమణి,సంఘం నాయకులు వెంకటేశ్వర్లు,వనజ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా పోలేపల్లి ఉదయ్ కుమార్



**దామరచర్ల, జూన్ 21,(ప్రజాజ్యోతి):**దామరచర్ల సిపిఐ మండల కార్యదర్శి గా మండలం లోని బొత్తల పాలెం గ్రామానికి చెందిన పోలేపల్లి ఉదయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం దామరచర్ల లో జరిగిన 9 వ, మండల మహాసభ లో జిల్లా కార్యదర్శి, ఏమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వరులు పోలేపల్లి ఉదయ్ కుమార్ ను మండల నూతన కార్యదర్శిగా ప్రకటిస్తూ నియామక పత్రం అందజేశారు. ఉదయ్ కుమార్ తన విద్యార్థి దశ నుండి ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంలో చేరి విద్యార్థి సమస్యలపై విరామం లేకుండా పోరాటం చేశాడు. ఆపై ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తూ, తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్నాడు. అతని ప్రతిభ ను గుర్తించి అధిష్టానం మండల కార్యదర్శి గా అవకాశం కల్పించింది .ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, నాకు ఇంతటి అవకాశం ఇచ్చిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంకు, జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు,మాజీ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్, మండల సహాయకార్య దర్శి ధనావత్ శాంతామ్మ, సీనియర్ కామ్రేడ్ కు జమ్ముల కోటయ్య లకు ధన్యవాదాలు తెలిపాడు. మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీని బలోపేతం చేసేందుకు తాను నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతూ కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరుపొంగు లక్ష్మయ్య, కోట బాబు, రవి, నిర్మల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో మిషన్ వాత్సల్య పథకంపై అవగాహన :ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం



**నిడమనూరు, జూన్ 21(ప్రజాజ్యోతి):**మోడల్ స్కూల్ లో విద్యార్థులకు మిషన్ వాత్సల్య పథకంపై ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదా బేగం అవగాహన కల్పించారు. శనివారం నిడమనూరు మండల కేంద్రంలో నిడమనూరు సెక్టార్ పరిధిలోని మోడల్ నిర్వహించారు. బాలల యొక్క చట్టాలపై, సమస్యలపై, బాల్యవివాహాలపై ఫోక్సో చట్టం ,పర్సనల్ హై జీనిక్, న్యూట్రిషన్ బాలల హక్కులపై హెల్ప్ లైన్స్ టోల్ ఫ్రీ నెంబర్స్ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ సైదా బేగం, ఐ.సి.పి.ఎస్. మహేష్ ,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బురుగు నిర్మల,అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి, పద్మజ, అలివేలు,హెల్త్ సిబ్బంది పి.హెచ్.ఎన్. రజని, హెల్త్ సూపర్వైజర్, మెరిస్టెల్లా ,ఎంఎల్ హెచ్ పి భవాని ,ఆశావర్కర్లు ,విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్**




**గరిడేపల్లి,జూన్ 21,(ప్రజా జ్యోతి) :** వచ్చేనెల తొమ్మిదవ తేదీన నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ కోరారు.మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఆశా వర్కర్లలో జరిగిన సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు చట్టాలుగా క్రోడికరించి వాటి అమలు కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఈ నాలుగు చట్టాల అమలు అయితే కార్మికుల జీవన ప్రమాణాలు ఇబ్బందులుగా మారుతాయి అని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోళ్లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26,000 వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు కుమ్ముకాస్తూ కార్మిక వర్గాలపై భారం మోపుతుందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా వచ్చేనెల జూలై 9 వ తేదీన కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా పాల్గొని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవాని,సైదమ్మ,పోలేపల్లి వంశీ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ వర్ధంతి



**హాలియా, జూన్21(ప్రజా జ్యోతి)** తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ వర్ధంతిని శనివారం హాలియా పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ పోరాటంలో జయశంకర్ సార్ పాత్ర వెలకట్టలేనిది అన్నారు.ఆయన స్ఫూర్తితోనే బిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు మాజీ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకట్ రెడ్డి,సైదాచారి, ఆంజనేయులు,కాశయ్య, నాగరాజు,చాపల సైదులు, వెంకటరెడ్డి,రాము నాయక్,రావుల లింగయ్య,రావులపాటి ఎల్లయ్య, రమేష్,రమణయ్య,బుర్ర మొగలయ్య,జానకి రాములు, శేఖర్,శ్రీను,మల్లికార్జున్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఒక ప్రాచీన విజ్ఞానం

**యోగా ద్వారా ఒత్తిడి తగ్గించి ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు**

**టూ టౌన్ ఎస్సై సైదులు**



**నల్గొండ జోన్ 21 (ప్రజా జ్యోతి)** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎస్.ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్, ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ టూ టౌన్ ఎస్సై సైదులు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యోగా అనేది మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఒక ప్రాచీన విజ్ఞానం అని తెలిపారు. యోగా ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, ఏకాగ్రతను పెంచుకోవచ్చు మరియు మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చు అని వివరించారు. అనంతరం వారికి పాఠశాల కరస్పాండెంట్ సత్య శ్రీ మరియు ప్రిన్సిపల్ సత్యనారాయణ శాలువతో సన్మానించడం జరిగింది. విద్యార్థులు యోగా ఆసనాలు ఎంతో ఉత్సాహంగా ప్రదర్శించారని పాఠశాల కరస్పాండెంట్ సత్య శ్రీ తెలియజేశారు. అదేవిధంగా వారు యోగా యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ఉపాధ్యాయులు ఉపాధ్యాయునీయులు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల సదస్సును జయప్రదం చెయ్యాలి

**జిఎంపియస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ**



**భూదాన్ పోచంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి)** ఈనెల 23న పోచంపల్లి మండల కేంద్రంలోని జిబిఆర్ గార్డెన్లో జరుగు గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల సదస్సును జయప్రదం చేయాలని గొర్రెల,మేకల పెంపందార్ల సంఘం జిఎంపియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ కోరారు. శనివారం రోజున జిఎంపిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని దేశముఖి గ్రామంలో జిఎంపియస్ సదస్సు కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం 2017లో ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకంలో రెండవ విడతగా జిల్లాలో 13000 యూనిట్లు రావాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో నగదు బదిలీ ద్వారా ప్రతి ఒక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని హామీ ఇచ్చి యేడాదిన్నర దాటినా అమలు చేయలేదని విమర్శించారు. గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారం కోసం గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో తమ వాటా కోసం గొల్ల కుర్మలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డైరెక్టర్ బండారు నరసింహ జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొండే శ్రీశైలం ఎంపీఎస్ నాయకులు నెలకంటి జంగయ్య దుర్గం ఐలయ్య బుగ్గ లక్ష్మయ్య నారి మల్లయ్య నరసింహ సైలు శ్రీశైలం జంగయ్య నరసింహ జంగిలి మల్లయ్య లంబ సాయిలు నూకుల నరసింహ జాతర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాలల సమీక్ష సమావేశం



**గరిడేపల్లి,జూన్ 21(ప్రజా జ్యోతి) :** శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల స్థాయి పాఠశాలల సమీక్ష సమావేశం నిర్వహించినట్లు మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చ త్రు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్ఎల్ న్/ ఎల్ ఐపి ప్రకారం బోధన జరగాలని, విద్యార్థులందరికీ నాణ్యమైన గుణాత్మకమైనటువంటి విద్య అందించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం పాఠ్యపుస్తకం,ఏకరూపా దుస్తులను, నోటు పుస్తకములను అన్ని పాఠశాలలకు అందజేయడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలల్లో న్యూ ఎన్రోల్మెంట్ సంఖ్య పెరిగింది కాబట్టి దానికి అనుగుణంగా విద్యను అందించటానికి అందరూ కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఎం సువర్ణ, డి నాగమణ, కనకయ్య నరసకుమారి, ప్రసన్న కుమారి, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గోవిందు, రాజారావు, బాల సైదిరెడ్డి, వెంకట్ రెడ్డి, హైమావతి సిఆర్పిలు రామకృష్ణ అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, ఉమా, మెసెంజర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బచ్ పన్ అకడమిక్ హైట్స్ స్కూల్లో ఘనంగా యోగ వేడుకలు



**మిర్యాలగూడ, జూన్ 21, ( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లో గల బచ్ పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్లో ఇంటర్నేషనల్ యోగ డే ను ఘనంగా నిర్వహించారు .స్కూల్ డైరెక్టర్ ఎండి నూరుద్దీన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతినిత్యం యోగా చేయడం వల్ల మనలో చురుకుదనం పెరిగి ఆరోగ్యంగా, మానసికంగా ఉత్తేజితు లవుతారన్నారు.యోగ వల్ల మన జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అది యోగాతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అజయ్ కుమార్ ,అకాడమిక్ ఇంచార్జ్ అఖిల, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల జియో ట్యాగింగ్ పూర్తి చేయాలి:

**గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్**

**కరీంనగర్ :** మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి జియో ట్యాగింగ్ వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, జియో ట్యాగింగ్, పి. ఎం. ఏ. వై సైట్ లో నమోదు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు,హౌసింగ్ పీడీలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఈ కాన్ఫరెన్స్ లో ఎం.డి మాట్లాడుతూ అధిక వర్షాలు వచ్చేలోపు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ లెవెల్ పూర్తిచేసేలా లబ్ధిదారులకు సూచించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ సైట్ నందు ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు, ఫోటో వంటివి అప్లోడ్ చేయాలని తెలిపారు. అన్ని ఇండ్లకు జియో ట్యాగింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.

# మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్





నేడు నకిరేకల్ లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి

నకిరేకల్ జూన్ 21 (ప్రజా జ్యోతి)బీ నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్న ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నకరికల్ పర్యటనపై శనివారం ఆమె నకరేకల్ మినీ స్టేడియంలో ఏర్పాట్ల పై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి పర్యవేక్షించారు. సుమారు 3000 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ శాసనసభ్యులు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు పంపిణీ చేయనున్న దృష్ట్యా ఈ కార్యక్రమానికి అవసరమైన వేదిక, టెంట్లు, షామియానా,తాగునీరు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. మంత్రి పర్యటన దృష్ట్యా నియోజకవర్గంలోని ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, నకిరేకల్ మున్సిపల్ కమిషనర్, ఇతర సంబంధిత అధికారులందరూ వారి వారి విధులను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వర్తించి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని,కార్యక్రమ విజయవంతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, నకిరేకల్ తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ గురించి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు






- విద్యార్థి దశ అనేది మనిషి యొక్క జీవనంలో కీలకమైనది
- యువత సరదాల కోసం చెడు వ్యసనాల బారిన పడకుండా చూసుకోవాలి
- గొప్ప లక్ష్యాలను సాధించుకోవాలి
- నార్కోటిక్స్ యాంటీ డ్రగ్స్ డీఎస్పీ బిక్షపతి రావు, సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి

నల్గొండ జూన్ 21 (ప్రజా జ్యోతి) నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్,ఆదేశానుసారం నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి సూచనల మేరకు, యాంటీ నార్కోటిక్స్ మరియు యాంటీ డ్రగ్స్ డి.ఎస్.పి బిక్షపతి రావు యుక్తంగా, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ బాలల ఉన్నత పాఠశాలలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఇట్టి సమావేశంలో యాంటీ నార్కోటిక్ మరియు యాంటీ డ్రగ్స్ డి.ఎస్.పి బిక్షపతి రావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది మనిషి యొక్క జీవనంలో కీలకమైన దశ అని, పాఠశాలలో నేర్చుకునే విషయాలు మన ముందుకు జీవనానికి దిశా నిర్దేశకాలుగా ఉంటాయని, కాబట్టి, పాఠశాల స్థాయి నుండి చెడు అలవాట్ల బారిన పడకుండా గొప్ప గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించుకోవడానికి తగిన కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా, నేటి సమాజంలోని యువత సరదాల కోసం, తెలిసి తెలియక చెడు వ్యసనాల బారిన పడుతూ, వాటిని మానుకోలేక వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ప్రతి ఒక్క విద్యార్థి మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తదుపరి, నల్గొండ వన్ టౌన్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు అని గుర్తు చేస్తూ, మీ పరిసర ప్రాంతాలలో గాని, చుట్టుపక్కల గాని ఎటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నా, మాదకద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియజేసి వాటిని అరికట్టే విధంగా చూడాలని సూచించారు. నల్గొండ జిల్లాని మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయాలని సూచించారు.అవగాహన కార్యక్రమం అనంతరం, విద్యార్థులు మరియు సమావేశంలో పాల్గొన్న అందరిచేత నార్కోటిక్ మరియు యాంటీ డ్రగ్స్ డి.ఎస్.పి బిక్షపతి రావు మాదకద్రవ్యాల నివారణ గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి సమావేశంలో నార్కోటిక్ మరియు యాంటీ డ్రగ్స్ డి.ఎస్.పి బిక్షపతి రావు, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రిన్సిపల్ యూసఫ్ ఉద్దీన్, నల్గొండ వన్ టౌన్ సిబ్బంది అజ్మత్, కృష్ణ, గాంధీ, పాఠశాల టీచర్లు బాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన అంతటి పారిజాత నరసింహ



చిట్యాల జూన్ 21 (ప్రజా జ్యోతి)బీ చిట్యాల మండలం వెలిమేడు గ్రామానికి చెందిన చిర్రగోని నరసింహా గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం శనివారం నరసింహ సంతాప సభ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య యాదవ్, పాల సంఘం డైరెక్టర్ మేడబోయిన అంజయ్య, యాదవ సంఘం డైరెక్టర్ చిరగోని మల్లేష్, చిర్రగోని లింగయ్య, చిరగోని జంగయ్య, చిరగోని యాదయ్య, చిర్రగోని బిక్షమయ్య చిరగ్గోని నరసింహా, చిరగోని చంద్రయ్య, చిరుగోని నరసింహా గోలి సురేష్ , గోలి నరేష్ తదితరులున్నారు.

## యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

పోచంపల్లిలో ఘనంగా యోగ దినోత్సవ వేడుకలు



భూదాన్ పోచంపల్లి, జూన్ 21 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలో బోధిధర్మ యోగ హెల్త్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతన్న విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి యోగాపై అవగాహన నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ శిక్షకురాలు కొయ్యడ సంధ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యోగాసనాలు నిర్వహించారు. అలాగే 2025 సంవత్సరంలో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులందరికీ శాలువాలు కప్పి షీల్డ్ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డి , మాజీ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి యోగ అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్ ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ, వీరం రామనాథం, ప్రధాన కార్యదర్శి చింత కిందికిరణ్, సహాయ కార్యదర్శి కెమ విష్ణుమూర్తి,సీత కృష్ణ, కోశాధికారి కొండమడుగు మల్లేష్, సహాయ కోశాధికారి కడవేరు చంద్రశేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, గౌరవ సలహాదారులు ఈపూరి ముత్యాలు, ముసునూరి యాదగిరి, సంగం చంద్రయ్య సంస్కృతిక కార్యదర్శులు వీద వెంకటేష్, ప్రచార కార్యదర్శి దోరణాల రత్నం, సహాయ ప్రచార కార్యదర్శి కొయ్యడ లింగస్వామి, సభ్యులు సిరిమల్లె పరమేష్, వీరం విష్ణు శాపాకర్ స్పైలాబ్, కొంగరి ప్రకాష్, గోషిక విష్ణు, దోర్నాల బాలరాజు కటిక ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం, ఆనందం









**గరిడేపల్లి, జూన్ 21,(ప్రజా జ్యోతి)** :మండలంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల, గరిడేపల్లి లోని కస్తూర్బా పాఠశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి లో, ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో చిన్నగారకుంట తండ గ్రామంలో యోగా దినోత్సవం వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ యోగా మానవాళి శారీరక,మానసిక స్థితిని సరిచేస్తూ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని అన్నారు ప్రతి ఒక్కరు యోగ చేస్తూ వారి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కొండాయిగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయు లు యోగ మాస్టర్ శివరామ ప్రసాద్ రకాల యోగ ఆసనాలను చేసి చూపించారు ఆసనాల ఉపయోగాలను ఆయన వివరించారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ విద్యార్థులు యోగాను దైనందిన జీవితంలో భాగస్వామ్యంగా చేసుకోవాలని దీనిద్వారా విద్యార్థి మానసికంగా గణనీయంగా వృద్ధి చెందరమే గాక సర్వతో ముఖ అభివృద్ధి సాధించే అవకాశం ఏర్పడుతుందన్నారు. యోగ అనేది భారతీయుల జీవన విధానమని మన పూర్వీకులు నుండి వారసత్వంగా మనకు వచ్చిందని ఆమె తెలిపారు. డా, నరేష్ మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యం, ఆనందం రెండు కలుగుతాయి అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఏపీవో సురేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం సువర్ణ,డి నాగమణి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కనకయ్య,నరస కుమారి, ప్రసన్నకుమారి, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, గోవిందు, రాజారావు, బాల సైదిరెడ్డి, వెంకటరెడ్డి, హైమావతి, సి ఆర్ పిలు రామకృష్ణ, అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, ఉమా, మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, మెసెంజర్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసిన నగర పంచాయతీ కమిషనర్

బేతంచర్ల : బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలను బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ శనివారం నాడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజనం వంట తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థులను భోజనం యొక్క నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వంట చేసి విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్, ప్రత్యేక అధికారి మెహరుణ్ణిసా బేగం, ఏఎన్ఎం ఉన్నారు.

## ప్రతి రోజు యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల :** ప్రతి రోజు యోగా సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని అయ్యుష్, జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా తీసుకొంటున్న ఆహారం తో చిన్న వయస్సులోనే రోగాల భారిన పడుతున్నారన్నారు. పాతకాలంలో యాభై ఏండ్లు దాటినా ఎటువంటి వ్యాధులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యం తో జీవించారన్నారు. నేటి పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ముప్పై ఇదేండ్లకే షుగర్, బిపి ల భారిన పడుతున్నారన్నారు. సంపూర్ణ ఆరోగ్యం తో జీవించాలంటే మన జీవితంలో ప్రతి రోజు యోగా ను చేర్చాలన్నారు. అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం తోపాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్డివో మధుసూదన్ తోపాటు జిల్లా స్థాయి అధికారులు, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల :** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయం ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ,పోలీస్ అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.మంగళవారం ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ.... యోగ విద్య ఒక అద్భుతమైన ప్రక్రియగా అభివర్ణిస్తూ, మన భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలం యోగ అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. యోగా వల్ల మనదేశానికి ప్రపంచంలో ఒక మంచి స్థానం వచ్చిందని, ఇది ప్రతీ భారతీయుడు గర్వపడే అంశం అని, యోగ వల్ల జరిగే లాభాలు గురించి వివరించారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల

## మాదకద్రవ్యాల నిర్మూలనపై యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు

**సిద్దిపేట :** మాదకద్రవ్యాల నిర్మూలనపై వారం రోజులపాటు ప్రణాళిక ప్రకారంగా యువతకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హేమావతి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వీక్ 2025 కార్యచరణ పై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యం అనేది సమాజానికి ఒక చీడపురుగు లాంటిదని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు యువత ఆకర్షితులవుతారు కాబట్టి ఉన్నత పాఠశాల విద్యా స్థాయి నుండి ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, నర్సింగ్, మెడికల్ తదితర విద్యాసంస్థలపై ప్రధానంగా ఫోకస్ పెడుతూ ఈనెల 26వ తేదీ వరకు మాదకద్రవ్యాలు వాడడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ అవేర్నెస్ కార్యక్రమాలలో భాగంగా ఒకరోజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, పాఠశాల, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ విద్యార్థులకు వేరువేరుగా వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్స్ తదితర కాంపిటీషన్స్ నిర్వహించాలని, అన్ని విద్యా సంస్థలలో సమీప ప్రాంతాల పోలీస్, ఎక్సైజ్ మరియు విద్యాశాఖ అధికారులచే ఆయా విద్య సంస్థలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, ప్రతి విద్య సంస్థలో వాల్ పోస్టర్లు అంటించాలని, యువతను ఆకర్షించేలా మాదకద్రవ్యాల నియంత్రణపై యువకుల చేతనే స్లొగన్స్ రాయించాలని, చివరి రోజు 26 వ తేదీ విద్యార్థులతో జిల్లా కేంద్రంలో మాదక ద్రవ్యాల నియంత్రణ ర్యాలీని నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి వక్తలచే పెద్ద ఎత్తున యువతకు అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ కాంత్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నియంత్రణ అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిపిఆర్ఓ రవికుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ, అడిషనల్ డిఆర్డిఓ, విద్యా, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలి

### ఐపిసి తెలంగాణ మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు

**హైదరాబాద్ :** మాతృ ప్రేమ యొక్క గొప్పతనాన్ని నేటి యువత తెలుసుకోవాలని ఐపిసి తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్ ఆకారపు పద్మిని పిలుపు నిచ్చారు. హైదరాబాద్ మారుతి నగర్ లో జరిగిన మాతృదేవోభవ సత్సంగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో ముఖ్యంగా యువత మాతృ ప్రేమ యొక్క గొప్ప దనాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లి ఎన్నో త్యాగాలు చేసి పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసి తల్లిని ఎప్పటికీ మర్చిపోరాదని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిని ప్రేమతో సంతోషంతో జీవించే విధంగా చూడాలని కోరారు. తల్లి గురువని ఆమె రుణం తీర్చుకోలేమని అంత కష్టపడి పెంచిన పిల్లలు తల్లిని ఎంత బాధపెట్టిన ప్రేమించి ఎప్పుడు తన పిల్లలు క్షేమంగా ఆరోగ్యంగా ఆయుష్ నిండుగా ఉండాలని తన జీవితాన్ని అంకితం చేసిన తల్లిని ఎల్లవేళలా తలచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిసి జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, సెంట్రల్ కోఆర్డినేటర్ సెల్వ రాజు జాతీయ నాయకురాలు చిత్ర తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెండ్ల సుధాకర్, భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ కుమారి సరిత , మహిళా నాయకురాలు ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.